COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేదీ : 16.10.2015
విజయవాడ

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : అంగన్‌వాడీ ఉద్యోగుల వేతన పెంపుదల జి.వో. వెంటనే విడుదల చేయాలని కోరుతూ...**

రాష్ట్రంలోని పేద దళిత పిల్లలకు పౌష్టికాహారం అందించడం, విద్యా బుద్దులు నేర్పడం, గర్భిణీ, బాలింత మహిళలకు పౌష్టికాహారం అందించటంతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, సర్వేలు లక్షమందిగా వున్న అంగన్‌వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్నారు. వీరంతా మహిళలు. వీరి వేతనాలు వర్కర్లకు రూ.7,100/–లు, ఆయాలకు రూ.4,600/–లు, మిని వర్కర్లకు రూ.4,600/–లకు పెంచుతున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ఆగస్టు 6న ప్రకటించింది. రెండు నెలలు గడిచిన తర్వాతకూడా ఇంతవరకు అమలు కాకపోవడం అన్యాయం.

రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగను రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించింది. కనీసం ఈ దసరాలోగానైనా వేతన పెంపుదల జి.వో విడుదల చేసి అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి